విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ధనవంతుడితో సమానంగా వైద్య సేవలు : మంత్రి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు:పేదలకు సంపూర్ణ ఆరోగ్యం అందించాలనే గొప్ప లక్ష్యం, తపనతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్యమంత్రిజగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం వెంకటాచలం మండలం సర్వేపల్లి జడ్పీ హైస్కూల్లో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును మంత్రి పరిశీలించారు. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేశారు. తొలుత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్, స్పాట్ రిజిస్ట్రేషన్, కేస్ షీట్ కౌంటర్, ల్యాబ్ టెస్టింగ్ కౌంటర్, మందుల పంపిణీ కౌంటర్ ను పరిశీలించినమంత్రిరోగులకుఅందిస్తున్న వైద్య సేవలపై ఆరాతీశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏ ఒక్కరూ కూడా ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండా, ప్రాథమిక స్థాయిలోనే ఆరోగ్య సమస్యలను ఇంటి వద్దకే వెళ్లి తెలుసుకొని మెరుగైన చికిత్స అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష ప్రధాన ఉద్దేశం అని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యశ్రీ పథకంలో వైద్యం చేయించుకున్న రోగులకు సంబంధించి నిరంతరం వైద్యుల పర్యవేక్షణ, మందుల పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఆరోగ్య సమస్యలను గుర్తించిన వారిని ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులకు తరలించి ఉన్నత స్థాయి వైద్యం అందేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. పేదల ఆరోగ్యానికి భద్రత కల్పించాలని, సంపూర్ణ ఆరోగ్యం తో ప్రజలకు ఆనందం అందించాలనే గొప్ప సంకల్పంతో ముఖ్య మంత్రి ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని చెప్పారు .సుమారు మూడు వేలకు పైగా వ్యాధులను ఆరోగ్యశ్రీలో చేర్చి పేదవాడికి మరింత ఆరోగ్య భద్రత కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంట్లో కుటుంబ సభ్యు లకు అవసరమైన ఏడు రకాల పరీక్షలు చేసి, వారి ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా వైద్య సేవలు,మందులు అందించనున్నట్లుచెప్పారు. భారతదేశంలో ఎక్కడా కూడా ఇలాంటి కార్యక్రమాలు లేవని, ఒక్క మన రాష్ట్రంలోనే ప్రజలకు మంచి చేయాలని ఆలోచన చేస్తూ గొప్ప నిర్ణయాలు తీసు కుంటున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కింద న్నారు. పేదలకు ప్రతి విషయంలోనూ అండగా నిలుస్తూ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు మంత్రి వివరించారు. అనంతరం సర్వేపల్లి, జోసఫ్ పేటలో అంతర్గత సిమెంట్ రోడ్లు, సైడు కాలువలు, ముస్లింల స్మశాన వాటికకు ప్రహరీ గోడ, సామూహిక రచ్చబండలను మంత్రి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట రమేష్, డిప్యూటీ తసీల్దార్ మధు, మండలస్థాయి అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్యులు,వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆరోగ్య రక్షణ కోసం జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం : ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఉపయోగపడుతుందని ఎంపీడీవో పెంచల శ్యామ్ అన్నారు మండలంలోని ముల్లులపూడి గ్రామపంచాయతీ పరిధిలో సచివాలయం దగ్గర జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెంచల శ్యామ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ఇంటింటికి వెళ్లి గ్రామ వాలంటీర్లు , ఆశా కార్యకర్తలు మరియు డాక్టర్లు సర్వే చేసి వారందరికీ గ్రామ సచివాలయం నందు 350 మందికి ప్రత్యేక డాక్టర్ల ద్వారా చెకప్ లు బ్లడ్ టెస్ట్‌లు మరియు మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శాసనసభ్యులు నలపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి ఈ గ్రామానికి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. పోషక విలువలతో కూడిన ఆకుకూరలు కూరగాయలు పండ్లు వివిధ రకాల పప్పుధాన్యాలు వంటివి ఆకర్షంగా నిలిచాయి అంతేకాక అంగన్వాడీ ద్వారా అందించే బాలామృతం పిండితో తయారుచేసిన వివిధ రకాల పిండి వంటలు కనిపించాయన్నారు ఈ కార్యక్ర మంలో తహసిల్దారు సుధీర్ బాబు ఎంఈఓ వెంకటరత్నం , డాక్టర్లు వినయ్ కుమార్ .ప్రత్యూష, పంచాయతీ కార్యదర్శులు రవణమ్మ కావేరి వైద్య సిబ్బంది సుబ్బారెడ్డి సుబ్బమ్మ వెంకటేశ్వర్లు కరిముల్లా సచివాలయంసిబ్బంది,గ్రామవాలంటీర్లు , ఉప సర్పంచ్ మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

మధ్యాహ్నభోజనకార్యక్రమాన్ని తనిఖీచేసిన ఎంపీడీవో

విశాలాంధ్ర - చిట్రగుంట: బోగోలు మండలతాళ్లూరులోనిమండల పరిషత్ ప్రాథమిక ఉన్నతపాఠశాల నందుజరుగుతున్నమధ్యాహ్న భోజనకార్యక్రమాన్నిమండలపరిషత్ అభివృద్ధి అధికారిఅమ్మిశెట్టి వెంకటసుబ్బారావుమంగళవారంతనిఖీ చేశాడువిద్యార్థులతోకలిసి భోజనంచేసి సంతృప్తిని వ్యక్తంచేశాడు పాఠశాలలో ఏదైనసమస్యలు ఉంటే తనదృష్టికి తేవాలనితెలుపగా విద్యా ర్థులు ప్రభు త్వంనుంచి అన్ని సంక్షేమపదకాలు అందుతున్నాయని తెలియజేశారు అనంతరం పాఠ శాలగదులన్నిటి పరిశీలించి నాడు నేడువనుల పురోగతినిప్రధానోపాధ్యాయులు నాగరాజునుఅడిగి తెలుసుకున్నారు నాడునేడు ద్వారా అన్ని పనులుత్వరితగతను పూర్తిచేయవలసిందిగా సూచించారు పైకార్యక్రమంలోపాఠశాల ఉపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శిశ్రీనివాసులుసచివాలయ సిబ్బంది వాలంటీర్లుపాల్గొన్నారు.

అన్నవరంలో మేకపాటి రాజన్నకి ఘన స్వాగతం

విశాలాంధ్ర - జలదంకి: మండలంలోని అన్నవరం సచివాలయ పరిధిలో మంగళవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డికి మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. ప్రధాన గ్రామంతో పాటు, ఎస్సి కాలనీలలో కార్యక్రమం జరగగా అక్కడి ప్రజ లు అడుగడుగునా శాలువాలతో సన్మానించారు. తమ ఇంటికి బంధువులు వచ్చినట్లుగా ఆప్యా యతను కనబరిచారు. గడపగడపకు కార్యక్రమంలో ఎండ వేడిమికి మేకపాటి రాజగోపాల్ రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. గట్టుపల్లి వైద్యాధికారిని పద్మజ వైద్య పరీక్షలు చేసి, వైద్య సేవలు అందించారు. విశ్రాంతి తీసుకోవాల్సిందిగా వైద్యులు మేకపాటి రాజగోపాల్ రెడ్డికి సూచించినా, మండల నాయకులు మరొక రోజు కార్యక్రమాన్ని చేద్దామని చెబుతున్నా,15 నిమిషాలలోనే అనా రోగ్యాన్ని సైతం లెక్కచేయక గడపగడపకు కార్యక్రమాన్ని కొనసాగించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్ బాబు, తాసిల్దార్ పద్మావతి, సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి,సర్పంచులు గుమ్మడి మార్తమ్మ, రావిప్రసాద్ ,తమ్మినేని సతీష్, జడ్పి టిసి శివ లీలమ్మ, నాయకులు ఇస్కా మదన్మోహన్ రెడ్డి, గొట్టిపాటి ప్రసాద్, మస్తాన్ రెడ్డి, గుర్రం ధనుష్, దామెర్ల దేవదాసు, గుమ్మిడి రమేష్, గోపాల్ రెడ్డి, సురే వెంకట శేషారెడ్డి, కోర్సపాటి రామిరెడ్డి, వరుసు మాల్యాద్రి, యనమల ప్రసాద్, గూడ శివారెడ్డి, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు వాలంటీర్లులే జగనన్న సైనికులు

- జెసియస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర

విశాలాంధ్ర - కందుకూరు రూరల్: స్థానిక కందుకూరు పట్టణపరిధిలోని సచివాలయం 5 మరియు సచివాలయం 10లో వాలంటీర్ల కుటుంబానికి జగనన్న సైన్యం యాప్ నందు భీమా నమోదు చేయడం జరిగింది. ఈసందర్భంగా జెసియస్‌కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తున్న వాలంటీర్ల కుటుంబానికి అండగా నిలిచి ఉండాలనే ఉద్దేశ్యంతో వాలంటీర్లతో పాటు కన్వీనర్లుకు గృహ సారథులులకు భీమా నమోదుచేయడంజరుగుతుంది. ప్రజలకు చేరుతున్న సంక్షేమం వాలంటీర్ల నిస్వార్థ సేవగా భావించి వారికి మేలు చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రివర్యులు జగన్‌మోహన్‌రెడ్డి వాలంటీర్ల కుటుంబంలో ఒకరికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించారు వీరితోపాటు స్థానిక శాసనసభ్యుడు మానుగుంట మహిధరరెడ్డి నాయకత్వంలో నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళుతున్న గృహ సారథులు కన్వీనర్లు కు కూడా వర్తించే విధంగా ఈ నమోదు ప్రక్రియ జరుగుతుంది.ఈరోజు జరిగిన కార్యక్రమంలో సచివాలయం అడ్మిన్ సెక్రటరీ లు యన్.శ్రీనివాసులు, భాగ్యలక్ష్మి,మొబీనా సచివాలయం కన్వీనర్లు గళ్ళా.వెంకటేశ్వర్లు వేముల.రాము గృహసారథులు సి.హెచ్.కామాక్షి దేవరకొండ ఆదిలక్ష్మి వాలంటీర్లు ధమ్ము వెంకటేశ్వర్లు,జి.గోపి మొహిద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

ఫిక్కీ ఫోరమ్ ఆఫ్ పార్లమెంటేరియన్స్ ప్రతినిధి బృందంలో జపాన్‌కు వెళ్లిన రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) ఆహ్వానము మేరకు ఫిక్కీ ఫోరమ్ ఆఫ్ పార్లమెంటేరియన్స్ ప్రతినిధి బృందంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు జపాన్ పర్యటనకు వెళ్లారు. ఈ బృందం అక్టోబర్ 9 నుండి 13వ తేదీ వరకు జపాన్‌లో పర్యటిస్తుంది.ఈ పర్యటనలో భాగంగా 9వ తేదీ జపాన్‌లో భారత రాయబారి, సిబి జార్జ్ భారత పార్లమెంటేరియన్ల బృందానికి టోక్యోలో విందు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) అనేది 1927లో స్థాపించబడిన దేశంలోని అపెక్స్ బిజినెస్ ఛాంబర్ అని, ఈ పార్లమెంటేరియన్ల ఫోరమ్ ద్వారా పరస్పర ఆసక్తి ఉన్న వివిధ విషయాలపై పార్లమెంటు సభ్యులతో సంభాషించడానికి ఒక వేదికను అందిస్తుందని అన్నారు. ఈ సమావేశాల ద్వారా భారతదేశము జపాన్ మధ్యన రాజకీయ, వ్యా పార నాయకులతో పరస్పర చర్చల ద్వారా భారతదేశంపై మంచి అవగాహనను పెంపొందించ వచ్చని, ఇరు దేశాల మధ్య రాజకీయ, ఆర్థిక సంబంధాలు బలపడేందుకు అవకాశం ఉంటు ందని బీద మస్తాన్ రావు తెలిపారు. డైట్ సభ్యులు (జపాన్ పార్లమెంట్), వ్యాపార నాయకులు ఆసక్తిగల సంస్థలతో సమావేశాలతో సహా సమగ్ర ఎజెండాను ఏర్పాటు చేసిన ఫిక్కీకి జపాన్‌లోని భారత రాయబారి సిబి జార్జ్‌కి బీద మస్తాన్ రావు ధన్యవాదాలు తెలిపారు. ఈ పార్లమెంటేరియన్ బృందం లోకసభ సభ్యులు రాజీవ్ ప్రతాప్‌రుడి ఆధ్వర్యంలో బీద మస్తాన్‌రావు సుశీల్ కుమార్ మోడీ, సంగీత ఆజాద్, హేమంత్ పాటిల్, రమ్య హరి దాస్,జయంత్‌చౌదరి మొదలగు పార్లమెంట్ సభ్యులు పాల్గొన్నారు.

అసైన్డ్ భూముల సవరణ చట్టాని రద్దు చెయాలి : ఏఐకెఎంఎస్



విశాలాంధ్ర - రాపూరు : జగన్ ప్రభుత్వ నూతనంగా తెచ్చిన అ సైన్డ్ భూముల అర్డినేన్స సవర ణ చట్టాని రద్దుచెయాలనిఅఖిల్ భారత రైతుకూలీ సంఘం జిల్లా కన్వీనర్ డిపి పోలయ్య డిమాండ్ చేస్తూ రాపూరులోని స్థానిక తహసీ ల్దార్ కార్యాలయం నందు సోమవారం స్థానిక రైతులతో కలసి తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈజిల్లా కన్వీనర్ పోలయ్య మాట్లాడుతూ జిల్లాలో అన్య క్రాంతమైన అస్సైన్మెంట్ భూములను తిరిగి లబ్ధిదారులకు అప్పగించాలని ,అలాగే అస్సైన్మెంట్ పిఓ యాక్ట్ చట్టాన్ని వెంటనేఅమలు చెయ్యాలని ఆయనడిమాండ్‌చేశారు. ఈ యకులు డిపిపోలయ్య, రమేష్, సుధా, సంజీవులు, తదితరులు పాల్గొ న్నారు.

కళాశాలకుకాంద్రసతీష్ నాయుడు బియ్యంవితరణ



విశాలాంధ్ర - చిట్రగుంట: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలవిద్యార్థినీ విద్యార్థులకు మధ్యాహ్నభోజన పథకంనిర్వహించేందు కుకాంద్ర యువనేస్తం వ్యవస్థాపక అధ్యక్షులు కాంద్రసతీష్ నాయుడు మంగళవారం250కేజీలు బియ్యాన్నికళా శాలకువితరణగా అందజేశారు కళాశాలకు దూరప్రాంతాల నుంచిపేదవిద్యార్థులువచ్చి విద్యనభ్యసిస్తున్నారని, వారికి మధ్యాహ్నం భోజన వసతికల్పిస్తే విద్యార్థుల సంఖ్య పెరగడంతోపాటు చదువుకునేసమయంకూడా కలిసివస్తుందని కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి చేసిన విజ్ఞిమేరకు కళాశాలనుపరిశీలించినసతీష్ నాయుడు విద్యా సంవత్సరానికి అవసరమయ్యే బియ్యాన్ని పంపిణీచేసేందుకు ముందుకు వచ్చాడు అందులో భాగంగా మంగళవారం 250 కేజీల బియ్యాన్ని సతీష్ నాయుడు తరపునవారి యువనేస్తం సభ్యులు పీట్ల ప్రత్యూష, శీను కళాశాల యాజమన్యానికి అందజేశారు ఈ సందర్భంగా కళాశాల విద్యాబి,వృద్ధికిసహకరిస్తున్న దాతసతీష్ నాయుడుకు ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

భూసేకరణ పనులు వేగవంతం చేయండి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: మెట్ట నియోజకవర్గాలైన ఆత్మకూరు, ఉదయగిరికి సాగుతాగునీటిని అందించే హైలెవల్ నిర్మాణ పనుల్లో మర్రిపాడు మండలం పడమటి నాయుడు పల్లి వద్ద చేపడుతున్న భూసేకరణ పనులు వేగవంతం చేయాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం నెల్లూరులోని మేకపాటి క్యాంపు కార్యాలయంలో భూసేకరణ విభాగం సర్వేయర్, డిప్యూటి తహశీల్దార్లు, ఆయా గ్రామాల రైతులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతులు తమ దృష్టికి తీసుకొచ్చిన సమ స్యల గురించి అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మర్రిపాడు మండలం పడమటి నాయుడుపల్లి వద్ద భూసేకరణ పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది అవసరమని అధికారులు సూచించడంతో వెంటనే జిల్లా జాయింట్ కలెక్టర్‌కు సమస్యను వివరించారు. భూ సేకరణకు సంబంధించి అధికారులను డిప్యూటేషన్ ద్వారా నియ మించి పనులు వేగవంతంగా జరిగేలా చూడాలని కోరారు. కలెక్టర్‌తో ఈ నెల 23న జరగనున్న సమీక్ష సమావేశంలో రాపూరు, ఆత్మకూరులకు చెందిన స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు సైతం హాజరై పనుల పురోగతిని వివరించాలని, సమస్యలు ఏమైనా ఉంటే కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చి వాటి పరిష్కా రానికి కృషి చేయాలన్నారు. త్వరగా భూసేకరణ పనులు పూర్తి చేసి రైతులకు నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని, హైలె వల్ కెనాల్ ఫేజ్-1, ఫేజ్-2 పనులు ఎలాంటి అంతరాయం లేకుం డా పూర్తి చేయాలని, దీని ద్వారా ఆత్మకూరు, ఉదయగిరి నియోజ కవర్గాల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని వివరించారు.

ఎమ్మెల్యే మహిధర్ రెడ్డిచే అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - లింగసముద్రం: మండల కేంద్రం లింగసముద్రం లోని కళ్యాణ మండపంలో మంగళవారం మళ్లీ రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావలసిన అవసరం గురించి మంగళవారం వైసీపీ నాయకులు ముఖ్యనేతలకు అవ గాహన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మహిధర రెడ్డి నియోజకవర్గ పరిశీలకులు కనకారావు మాదిగ విచ్చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు వచ్చేవరకు ప్రతి వైసీపీ నాయకుడు కార్యకర్త జనంతో కలిసి ఉండా లన్నారు. ముఖ్యంగా సంక్షేమ పథకాలు అభివృద్ధి ఆరోగ్యశ్రీ సచివాల య వ్యవస్థ నాడు నేడు ఇతర అంశాల గురించి విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నా కృష్ణయ్య వైసీపీ మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి జె సి ఎస్ కన్వీనర్ కృష్ణారెడ్డి లింగసముద్రం సర్పంచ్ పులి రాఘవులు ఆయా గ్రామ ఎంపీ టీసీలు సర్పంచులు, సచివాలయ కన్వీనర్లు గృహ రథసార థులు పాల్గొన్నారు

మసీదులో ప్రార్థనలు నిర్వహించిన మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని 10వ వార్డులో గల అక్స మసీదు నందు మంగళవారం సాయంత్రం కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు టిడిపి పార్టీ శ్రేణులు మసీదు వద్ద ముస్లింలతో కలిసి ప్రార్థనలు నిర్వహించారు. చంద్రబాబు పై పెట్టిన అక్రమ కేసులు నుండి బయటపడాలని వారు ప్రార్థించారు. చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా త్వరగా బయటకు రావాలని కోరుకుంటూ దువా చేశారు.

ప్రపంచ ఆర్థరైటిస్ డే సందర్భంగా 7రకాల పరీక్షల స్పెషల్ ప్యాకేజీ రూ.999

----- నెల్లూరు అపోలోహాస్పిటల్ -----

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ప్రపంచ ఆర్థరైటీస్ డే సందర్భంగా నెల్లూరులోని అపోలో స్పెషాలిటీ హాస్పిటల్‌లో మంగళవారం నుండి స్పెషల్ ప్యాకేజ్ అందుబాటులోకి వచ్చింది. 5వేల రూపాయలు విలువైన 7 రకాల మోకాలి (నీ) సమస్యల పరీక్ష 5వేల రూపాయల విలువైన నీ స్క్రీనింగ్ పరీక్షలు కేవలం 999 రూపాలయకే రోగుల కోసం అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈనెల 31వ తేదీ వరకూ ఈ స్పెషల్ ప్యాకేజీ అమల్లో ఉంటుందని వైద్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళవారం అపోలో హాస్పిటల్ లో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీరాం సతీష్, సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్స్ డాక్టర్ చీమల వివేకానందరెడ్డి, డాక్టర్ ఎం. శశిధర్ లు మీడియా సమావేశంలో మాట్లాడారు. నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ లో మోకాలి సంభంధ వ్యాధులకు అధునాతన వైద్య చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ చికిత్సలను రోగులకు మరింత చేరువ చేసేందుకు ప్రపంచ ఆర్థరైటీస్ డే ను పురస్కరించుకుని తక్కువ ధరలకే ఎక్కువ పరీక్షలు చేసే స్పెషల్ ప్యాకేజీ అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. 5వేల రూపాయలు విలువైన 7 రకాల పరీక్షలను ఈనెల 31వ తేదీ వరకూ కేవలం 999 రూపాయలకే చేయనున్నట్లు తెలియజేశారు. ఇందులో భాగంగా డాక్టర్ కన్సల్టేషన్ తో పాటూ %BMI, Uric Acid, C.B.C, R.B.S, Creatinine, X-Ray (Both The Knees%) పరీక్షలను నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని మోకాలి నొప్పి సమస్యలు ఎదుర్కొనే రోగులు సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు కోరారు. ఈ సమావేశంలో అపోలో వైద్యులు డాక్టర్ చరణ్ డాక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

సిఐని కలిసిన ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ సభ్యులు

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణంలో గత 4 సంవత్సరాలుగా కుల, మతలకతీతంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ కందుకూరు సిఐ షేక్.నఫీజ్ బాషాని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ చేసే కార్యక్రమాలని వారి కి వివరించగా దానికి సిఐ ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ వారు చేసే సేవ కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని, భవిష్యత్‌లో వారు మరిన్ని మంచి కార్యక్రమాలతో ముందుకు వెళ్లాలని అకాంక్షిస్తూ ఫౌండేషన్ వారు నిర్వహించే ప్రతి కార్యక్ర మానికి తనవంతు సహాయ, సహకారాలు తప్పకుండా అంది స్తాను అని హామీ ఇస్తూ ఫౌండేషన్ సభ్యులను ప్రత్యేకంగా అభినం దిం చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ సాజిద్, సెక్రె టరీ షంషేర్, ట్రెజరర్ హాఫీజ్, ఇంఛార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్, షమ్షూద్దీన్, అబూబకర్ పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన

విశాలాంధ్ర - ఉలవపాడు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం భీమవరం సచి వాలయం 1 పరిధిలో గ్రామపంచాయతీ పరిధిలో సచివాలయం దగ్గర జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఉలవపాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎల్ చెంచమ్మ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని ఇంటింటికి వెళ్లి గ్రామ వాలంటీర్లు , ఆశా కార్యకర్తలు మరియు డాక్టర్లు సర్వే చేసి వారందరికీ గ్రామ సచివాల యం నందు ప్రత్యేక డాక్టర్ల ద్వారా చెకప్ లు బ్లడ్ టెస్ట్ లు మరియు మందులు ఉచితముగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దారు , డాక్టర్లు, వైస్ ఎంపీపీ ,వైసీపీ నాయకులు కృష్ణారెడ్డి నాగేశ్వరావు సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు , సర్పంచ్ మరియు గ్రామ నాయకులు, మండల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పౌష్టికాహారం అంగన్వాడీ వర్కర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది . అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

చంద్రబాబు కోసం టీడీపీ నేతల పూజలు, ప్రార్థనలు

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ :తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో పట్టణంలోని మక్కా మసీదులో ముస్లిం సోదరులతో కలిసి దువా కార్యక్రమాన్ని నిర్వహించారు. చంద్రబాబు నాయుడునిర్దోషిగా త్వరగా జైలునుంచి బయటికి రావాలని, ఆయన క్షేమంగా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ సలాం, రాష్ట్ర ముస్లిం మైనారిటీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నియోజకవర్గ ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షుడు షేక్ ఫిరోజ్, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ జియావుద్దీన్, పట్టణ ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షుడు కరిముల్లా, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, నెల్లూరు పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి షేక్ రూబీ, సయ్యద్ అహ్మద్ బాషా, షేక్ గౌస్ బాషా, షేక్ నజీర్, షేక్ జిలాని, సలీం, గౌస్ బాషా, షేక్ ఖలీల్, షేక్ మమ్ముషా, నాయకులు చిలకపాటి మధుబాబు, గోచిపాతల మోషే, వడ్డెళ్ళ రవిచంద్ర, బెజవాడ ప్రసాద్, చుండూరి శీను, పులి నాగరాజు, దువ్వూరి రమేష్, ముప్పవరపు వేణు మరియి ఇతర నాయకులు పాల్గొన్నారు.

జైలు నుంచి కడిగిన ముత్యంగా ప్రజల మధ్యకు రావాలి

విశాలాంధ్ర - రాపూరు : తెలుగుదేశం పార్టిజాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు జైలు నుంచి కడిగిన ముత్యంగా విడుదలై ప్రజల మధ్యకు రావాలని కోరుకుంటూ రాపూరు మండలపార్టీ అధ్యక్షులు, దందోలు వెంకటేశ్వర్లు రెడ్డి ఆధ్వర్యంలో, రాపూరు మేజర్ పంచాయతీలోని మద్దుల మడుగు సమీపంలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు శ్రీఅయ్యప్ప దేవాలయంలో మరియు ప్రాంగణంలో యున్న అజనేయస్వామి ఆలయాలలో రాపూరు తెలుగు దేశం రాపూరు మండల అధ్యక్షులు దందోలు వేంకటేశ్వరరెడ్డి అద్వార్వాన కార్యకర్తలతో కలసి ప్రత్యేక పూజలు నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ ఉప అధ్యక్షులు, కొం డ్లపూడి రాఘవరెడ్డి, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధిను వ్వుల శివరామకృష్ణ, రాష్ట్రా ఎ స్ సి సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ పచ్చిగళ రత్నయ్య, పట్టణ అధ్యక్షులు ఏదోటి కోటేశ్వరరావు, తెలుగు మహిళా మండలఅధ్యక్షురాలు చిల్లువూరి రమణమ్మ, మాజి సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ బత్తిన శ్రీహరిరెడ్డి, ముఖ్యనాయకులు పాపయ్య, పరందామ య్య, బాలయ్య, మహేష్, చింత గుంట రాజా, పచ్చిగళ్ళ వెంకటేశ్వర్లు, మధునాయుడు, జయ రామిరెడ్డి, వసంత్, శివారెడ్డి, నరసయ్య, బాలకృష్ణ, వేమయ్య, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గున్నారు

స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజల్ని దోచేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం

- సిపిఐ నెల్లూరు నగరకార్యదర్శి అరిగెల నాగేంద్ర సాయి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: పెంచిన కరెంటుచార్జీలు తగ్గించే వరకు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 9 నుండి16 తేదీ వరకు పోరాటాలు చేస్తామని సిపిఐ నగర కార్యదర్శి అరిగెల నాగేంద్ర సాయి తెలిపారు. అందులో భాగంగా మంగళవారం నెల్లూరు నగర సమితి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ శాఖ ఆధ్వర్యంలో కుక్కలగుంట కృష్ణ మందిరం మహాలక్ష్మి గుడి వరకు పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గిం చాలని వినూత్నంగా లాంధరులతో ప్రదర్శన నిర్వహించారు.ఈ సంద ర్భంగా కుక్కల గుట్ట సెంటర్లో జరిగిన నిరసనకార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి అరిగెల నాగేంద్రసాయి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఎన్నికలు అయిన తర్వాత అది, కారదాహంతో ఇచ్చిన హామీలు మర్చిపోవడం సిగ్గుచేటు ఉచిత కరెంటు ఇస్తానని నమ్మబలికి ఇవాళ స్మార్ట్ కరెంట్ మీటర్ల పేరుతో సర్వీస్ ఛార్జీలు సర్చార్జీలు విధిస్తూ ప్రజలపై దినపు భారాన్ని మోపుతున్నారని పరిగెల సాయి విమర్శించారు ఈరోజు సామాన్య మానవుడు తన ఇంటికి అయిన కరెంటు చార్జీలకు అదనంగా ఈ ఈ మొత్తాన్ని కట్టలేకచాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ స్మార్ట్ మీటర్ల తయారీ బాధ్యత ఆదానికి అప్పగించి ప్రజల సొమ్ము దోచుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాడు బిజెపి తానా అంటే తందానా అనే జగన్మోహన్ రెడ్డికి తను చేసే తప్పులను ప్రజల్లోకి తీసుకెళ్లి కరెంటు చార్జీలు తగ్గేవరకు పోరాటాల ద్వారా తగిన బుద్ధి చెప్పి 2024 ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారనితెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు వి రామరాజు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మస్తాన్ షరీఫ్ ,సిపిఐ నెల్లూరు నగర సమితి నాయకులు , ముక్తియార్, అజయ్ బాబు ప్రత్యుష్,సతీష్, స్టాలిన్, హరయ్యాతదితరులతోపాటు నగరంలోని పలుశాఖ కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

శానయాపాళెంలో జగనన్న ఆరోగ్య సురక్షా క్యాంప్

విశాలాంధ్ర- రాపూరు: ఇంటింటా ఆరోగ్యం ఇంటి వద్ద కే డాక్టర్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకం గా తలపెట్టిన జగనన్న అరోగ్య సురక్షా క్యాంప్ రాపూరు మండ లం లోని శానయపాళం సచివా లయ ప్రాంగణంలో రాపూరు మండల అభివృద్ధి అది, కారి అప్పాజీ అద్వార్యాన శానయ పాళెం సర్పంచ్ పర్యక్షణలో జరి గిన కార్యక్రమములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వేపి నాపి వైద్యాధి కారులు డాక్టర్ సూర్యదర్మేంద్ర,సిబ్బందితో ఎఎన్ఎంలతో జగ నన్న అరో గ్య సురక్షా క్యాంప్ నిర్వహించిన కార్యక్రమములో వైఎస్ ఆర్ సిపి నాయ కులుమాటాడుతూ, ఇంటింటా వైద్యం ఇంటింటికి డాక్టర్ అనే సంకల్పంతో ప్రజలందరూ ఆరోగ్యంగా వుండాలనె సంక ల్పంతో తలపె ట్టిన జగనన్న అరోగ్య సురక్షా కార్యక్రమం లో అధిక సంఖ్యలో పాల్గొ న్నారని,ప్రజలు కోసం అన్ని విధాలా గా సేవ లంది స్తున్న జగనన్న, అన్నిటికి తానున్నంటు ప్రజల మనిషిగా మన కోసం పాటుపడుతున్న తిరుపతి జిల్లా అధ్యక్షులు,వెంకటగిరి నియే జక వర్గ సమన్వయ కర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డినిరాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజా రిటీతో గెలిపించు కొందాం అనితెలియజేసారు.ఈ కార్యక్రమంలో మం డల విద్యాధికారి జిలానిబాషా సచివాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, ఎఎన్ఎంలు, అంశావర్కర్లు, అంగన్వాడి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్య సేవలు

విశాలాంధ్ర - మనుబోలు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని మనుబోలు ఇన్చార్జి ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ వైద్యశాల డాక్టర్లతో పలు అనారోగ్యం పారిన పడిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా ప్రభుత్వంమే మందులు పంపిణీ చేస్తుందన్నారు. మంగళవారం కటువపల్లి సచివాలయం ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. వాలంటీర్లు, ఆశాలు, వైద్య సిబ్బంది గత 20 రోజులుగా పంచాయతీ పరిధిలో ఇంటి ంటా సర్వే నిర్వహించి అనారోగ్యంతో ఉన్న వారిని గుర్తించి టొకన్లు ఇచ్చామని, పరీక్షించి ,వైద్యసేవలు అందించడంతోపాటు ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు.

శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరం, మొగిలిచెర్ల - దేవి నవరాత్రుల మహోత్సవం

విశాలాంధ్ర - లింగసముద్రం: శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరం, మొగిలిచెర్ల వద్ద ప్రతి సంవత్సరం శరదృతువులో వచ్చే దేవి నవరాత్రులను అత్యంత ఘనంగా నిర్వహించడం ఒక ఆనవాయితీ. దానికి కారణము లేకపోలేదు, ఈ క్షేత్రంలో మోక్ష ప్రాప్తి పొందిన మన మొగిలిచెర్ల అవధూత శ్రీ దత్తాత్రేయ స్వామి వారు, తమ సాధనా సమయ ఆసాంతం ఆ పార్వతీ పరమేశ్వరులను శ్రీ స్వామి వారు తల్లితండ్రుల లాగానే భావించేవారు. అంతే కాదు, శ్రీ స్వామి వారి సాధనలో అనేక కీలక ఘట్టాలను సైతం నిర్దేశించింది ఆ ఆదిదంపతులే అని శ్రీస్వామి వారే స్వయంగా తెలిపారు. అందుకనే, మన దత్తక్షేత్రంలో ఆ గౌరీశంకరులకు సంబంధించిన ఏ విశేషమైన ఎంతో ఘనంగా, శోభాయమానంగా మరియు కన్నులపండుగగా జరపడం ఒక నియమంగా ఆచరిస్తున్నాము. తొమ్మిది రోజుల పాటు మన మందిరంలో ఈ మహోత్సవంలో ఎన్నో విశేషాలు ఉన్నాయి. అందులో మొదట మనం మాట్లాడుకోవాల్సింది అమ్మవారికి ఇక్కడ ఆ తొమ్మిది రోజులపాటు జరిగే కైంకర్యాల గురించి.. నవరాత్రుల ప్రారంభరోజున, అర్చక స్వాములు ప్రధాన మందిర మండపం లోనే ఉత్తర దిక్కున శాస్త్రోక్తంగా ఆ జగన్మాత మూర్తిని ప్రతిష్టాపన చేస్తారు. అది మొదలు, నవరాత్రుల తొమ్మిది రోజుల పాటు ఆ దినం యొక్క ప్రాశస్త్యాన్ని బట్టి, 9 రకాల అలంకారాలతో, అలంకార ప్రాశస్త్యాన్ని తెలిపే పూజ విధానాలతో అమ్మవారిని పూజిస్తారు. ఈ అక్టోబర్ మాసం 15వ తారీఖు నుంచి 24 వ తారీఖు వరకు, మొగలిచెర్ల శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరం వద్ద జరిగే ఈ మహోత్సవానికి.. అన్ని ఏర్పాట్ల ప్రణాళిక రూపొందించడం కూడా మొదలుపెట్టాము . అంతేకాదు, ఈ దేవినవరాత్రుల అన్ని రోజులలో సామాన్య భక్తులకే కాక భవాని దీక్షాధారులకి సైతం అంటే రోజుకి షుమారు 700 నుంచి 800 మందికి మధ్యాహ్నం మరియు రాత్రికి ఉచిత అన్నప్రసాదం ఏర్పాట్లు చేస్తున్నాం. అంతేకాకుండా.. విజయదశమి నాడు జరిగే ప్రత్యేక ఉత్సవాన్ని తిలకించడానికి వచ్చే భక్తులు మరో మూడు, నాలుగు వేల మందికి కూడా ఆరోజు ఉచిత ఆహారం అందిస్తు న్నా ము..మన మొగలిచెర్ల అవధూత ఆ దత్తాత్రేయని కృప, ఆ జగ న్మాత చల్లని దీవెన మరియు నిర్విరామంగా మాకు లభించే దాతల సహకారంతో ఈ సంవత్సరపు దేవి నవరాత్రులు సైతం ఎప్పటిలా గానే ఎంతో ఘనంగా జరుగుతాయని ఆశిస్తున్నాం... ఉచిత అన్నప్రసాద కార్యక్రమంలో మీరు కూడా మీ వంతు సహకారం అందిస్తారని దేవస్థాన పంచపారంపర్య ధర్మకర్త పవని నాగేంద్ర ప్రసాద్ భక్తులను కోరారు.

నోటీసు

మహారాజశ్రీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగ దారుల సమస్యల పరిష్కార కమీషన్ గారి కోర్టు, విజయవాడలో
ఎఫ్.ఎ.ఐఎ నెం.458/2023, (చెక్కు పిటీషన్), ఇన్ ఎఫ్.ఎ.నెం.785/2018
(నెల్లూరు జిల్లా వినియోగదారుల ఫోరమ్ నెల్లూరు వారి ఫైలు)
(సి.సి. నెం.116/2017)

బిట్వీన్:
రినాల్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, చెన్నై - 600032,
- పిటీషనర్ / అప్పిలెంట్ / ఆపోజిట్ పార్టీ
మరియు
పంకి దేవి అలియాస్ పింకి అలియాస్ పింకి దేవి పార్మర్ మరియు ఇతరులు
- రెస్పాండెంట్స్ / రెస్పాండెంట్స్ / కంప్లైనెంట్టు:

ఆర్-2: ఆరుణా మోటర్స్ ప్రైవేట్ లిమిటెడ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ మేనేజర్, **చిరునామా:** సర్వే నెం. 83, కాకుటూరు గ్రామము, వెంకటాచలము మండలం, నెల్లూరు జిల్లా - 524320.

పై నెంబరు **ఎఫ్.ఎ.ఐఎ. నెం. 458/2023,** (చెక్కు పిటీషన్), **ఇన్ ఎఫ్.ఎ.నెం.785/2018** లో రెస్పాండెంట్ అయిన మీకు పై స్టేట్ కమీషన్/శ్రీ కోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసులు పంపినసూ మీకు ముట్టనందున ఈ పేపర్ ప్రకటన ద్వారా నోటీసు చేయవలసినదిగా హైకోర్టు/స్టేట్ కమీషన్ వారు ఆర్డరు వేస్తూ **దీ.30.10.2023** కి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు **ఉ॥గం॥10-30ని॥లకు** మీరు స్వయంగాగాని లేక మీ అడ్వకేటు ద్వారా గాని పై కమీషన్ వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల సదరు అప్పీలును మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 30.10.2023.

కింగ్ స్టబ్ & కసివా అడ్వకేట్స్
పిటీషనర్/అప్పిలెంట్/ ఆపోజిట్ పార్టీ తరపు న్యాయవాది, విజయవాడ,
సెల్: 7729809921

నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు మంగళవారం జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలోజిల్లాలో నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్, అస్తి సంబంధిత నేరాలు ఇతర కేసుల నమోదు, చేధనల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించి, సిడి ఫైల్స్ క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది.విజబుల్ పోలీసింగ్, రాత్రి గస్తీని మరింత బలోపేతం చేయాలని, తద్వారా చట్ట వ్యతిరేక/అసాంఘీక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ఆదేశాలు జారీ చేసారు..దర్యాప్తు బాగా చేసిన, ముద్దాయిలను సత్వరమే అరెస్ట్ చేసి, పెండింగులో ఉన్న కేసులను తగ్గించుటలో ప్రతిభ కనబరిచిన అధికారులు,సిబ్బందిని అభినందించిప్రశంసాపత్రాలను అందజేసిన ఎస్పీఈ సమావేశంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్), (క్రైమ్స్), లీగల్ అడ్వైజర్, జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఈనెల 13న బహిరంగ చర్చకు మేం సిద్ధం

---- మీరు సిద్ధంగా ఉండండి ----

విశాలాంధ్ర - కందుకూరు రూరల్: ఇటీవల కందుకూరు అభివృద్ధిపై బహిరంగ చర్చకు మేము సిద్ధం అంటూ ఎమ్మెల్సీ, టిడిపిల మధ్య జరుగుతున్న వాదోపవాదాలకు మంగళవారం తెరపడింది. స్థానిక కోవూరు రోడ్ లోని ఎమ్మెల్సీ మాధవరావు నివాసం వద్ద ఎమ్మెల్సీ వర్గీయులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల టిడిపి నాయకులు బహిరంగ చర్చకు మేము సిద్ధం తేదీ, సమయం మీరు చెప్పండి అని చేసిన సవాళ్లను స్వీకరిస్తూ ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు ఆదేశాల మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని వారు అన్నారు. ఈనెల 13న తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్దకు ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు రావడం జరుగుతుందని ఎమ్మెల్సీ స్థాయికి తగ్గ నాయకులు ఆ సమావేశానికి రావాలని తెలిపారు. 2014 నుండి 2019 వరకు టిడిపి ప్రభుత్వం కందుకూరు నియోజకవర్గం కి చేసిన అభివృద్ధి 2019 నుండి నేటి వరకు వైసిపి ప్రభుత్వం కందుకూరు నియోజకవర్గానికి చేసిన అభివృద్ధిపై ఈ చర్చ కొనసాగుతుందని వారు తెలిపారు. ఈ సమావేశం ఏర్పాటు చేసిన వారిలో వాకా రాజారెడ్డి, చిరంజీవి రెడ్డి, కొల్లూరి కొండయ్య, తురకా సురేష్, పులిచెర్ల వెంకట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రుచికరమైన వంటకాలతో అలరించిన ఎమ్మెస్సార్ ఫుడ్ ఫెస్టివల్

విశాలాంధ్ర - కావలి: పట్టణంలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాల లో రుచికరమైన వంటకాలతో మంగళవారం నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ ఆహార ప్రియులను అలరించింది. కాలేజి గౌండ్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు అద్భుతమైన, రుచికరమైన పలు వంటకాలను 25 స్టాల్స్ లో ఏర్పాటు చేశారు. పలు జూనియర్ కళాశాల విద్యార్థులు, పాటశాల విద్యార్థులు విచ్చేసి పలు ఆహార పదార్థాలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి మాట్లాడుతూ విద్యార్థులకు మానసిక ఉల్లాసం కల్పించడానికి ఇలాంటి కార్యక్రమలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కష్టం విలువ, రూపాయి విలువ, మార్కెటింగ్, తదితర ఆలోచనలు ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థులకు తెలిసి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తల్లపనేని ఉమ, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గిరిజనులకు వైద్య శిబిరం నిర్వహించిన ఆపద్భాందవులు

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని ఆపద్బాందవ సేవా ట్రస్ట్ మూడవ వార్షికోత్సవం సందర్భంగా మాన్వి శ్రీ ప్రథమ చికిత్స కేంద్రం సౌజన్యంతో ఆపద్భాందవ సేవా ట్రస్ట్ చైర్మన్ దామ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో పట్టణంలోని కావేరిగుంట గిరిజన కాలనీ లో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పాల్గొన్న 150 మందికి డాక్టర్ మాలినిదేవి, డాక్టర్, నరేంద్ర బాబు, డాక్టర్ అల్లం శ్రీనివాసులు, డాక్టర్ శశిధర్, డాక్టర్ దినకరన్, తదితరులు వైద్యసేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అన ంతరం అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు ఖాదర్ బాషా మాట్లాడుతూ ఆపద్భాంధవ సేవా ట్రస్ట్ ద్వారా మధు సూధనరావు, ప్రతి సంవత్సరం సంస్థ వార్షికోత్సవములో పేద, బడు గు,బలహీన వర్గాలకు ఎన్నో సామాజిక సేవా కార్యక్రమములు చేస్తున్నారని అలాగే గ్రామీణ వైద్యులుగా ప్రతిరోజు రోగులకు వైద్య సేవలు అందిస్తు న్నారని, వారు చేస్తున్నసేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ దామ మధుసూదన్ రావు, ఘంట సాలరామచంద్రరావు,పి.వి.రమణయ్య,వట్టురుమస్తానయ్య, మాలకొండారెడ్డి, ఖాదర్ బి, జమీర్, బ్రహ్మయ్య, శారద, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు

విశాలాంధ్ర - కావలి : అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. మంగళవారం రాత్రి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ ఓటమి భయంతో జగన్మోహన్ రెడ్డి వ్యవస్థని అడ్డుపెట్టుకొని టిడిపి నేతలపై అక్రమ కేసులు బనాయిస్తూ, సైకో ఆనందాన్ని పొందుతున్నారని, కేవలం కక్ష సాధింపు కోసమే చంద్రబాబు ని అక్రమంగా అరెస్టు చేయడం వారి నీచ సంస్కృతికి నిదర్శనం అన్నారు. టిడిపి హయాంలో 6 లక్షల కోట్ల అవినీతి జరిగిందంటూ వైసీపీ నేతలు మాట్లాడు కోవడమే తప్ప 60 రూపాయల అవినీతిని కూడా నిరూపించలేకపోయారని అన్నా రు. స్కిల్ డెవలప్మెంట్ పేరుతో ఎంతోమంది యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడుదే అన్నారు. అదేవిధంగా ప్రతి ఇంటికి రూ.149 ఖర్చుతో ఇంటర్నెట్, ఫోన్, టీవీ సౌకర్యాలను కూడా చంద్రబాబు అందించారని ఈ సందర్భంగా తెలియజేశారు. చంద్రబాబుపై మోపినకేసులో రిమాండ్ రిపోర్ట్ పేజీ నెం-16లో ఒక పేరాలో రూ.145.37 కోట్లని, మరో పేరాలో రూ.279 కోట్లు అని, పేజీ నెం-21 లో అసలు ఈ సొమ్మంతా ఎటుపోయిందో, ఎవరి ఖాతాల్లోకి వెళ్లిందో తెలియదని సీఐడీ వారు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. డబ్బు ఎంతో తెలియకుండా, ఎవరి ఖాతాల్లోకి వెళ్లిందో తేలకుండా, చంద్రబాబు తప్పు చేశాడని ఎలా అంటారన్నారని మండిపడ్డారు. ఫైబర్ నెట్ అండర్ గ్రౌండ్ కేబుల్స్ కోసం రూ.5 వేల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారని, అండర్ గ్రౌండ్ కేబుల్స్ కు అంత ఖర్చు వద్దని కరెంట్ పోల్స్ ను వినియోగించుకుని ఫైబర్ గ్రిడ్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.

భూసమస్యలవ అర్జీలపై ప్రత్యేక దృష్టిసారించాలి : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: భూ సమస్యలపై ప్రజల వద్ద నుండి వచ్చే అర్జీలపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ యం.హరినారాయణన్, రెవెన్యూ అధికా రులను ఆదేశించారు. మంగళవారం సాయం త్రం కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ హరినారాయణన్, జాయింట్ కలెక్టర్ ఆర్. కుర్మనాథ్ తో కలసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ డివిజనల్ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్లు, మండల సర్వే యర్లు, విఆర్ఓలు, విలేజ్ సర్వేయర్లతో సమావేశమై నోషనల్ ఖాతాలు, ముటేషన్, హౌస్ సైట్ పట్టాలు, ఎఫ్ లైన్ అప్లికేషన్స్ తదితర రెవె న్యూ అంశా లపై మరియు రీ సర్వే పురోగతిపై సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు ఇవ్వడమైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో ముటేషన్, రీ సర్వే, వెబ్ లాండ్ లో పేరు నమోదు తదితర భూ సమ స్యలపై ప్రజల నుండి వచ్చే అర్జీలపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించదగిన సమస్యలను సత్వరం పరిష్కరించాలని, పరి ష్కారం చేయలేనివి ఈ కారణం

వలన పరిష్కారం చేయడం లేదో నిర్దిష్టమైన కారణాలు సంబంధిత అర్జీదారులకు తెలియచేయాలన్నారు. నిర్దిష్టమైన కారణం లేకుండా ఏ ఒక్క ధరఖాస్తును తిరస్కరించరాదని జిల్లా కలెక్టర్ స్పష్టంచేశారు. సచివాలయం పరిధిలోనే రెవెన్యూ అంశాలకు సంబం ధించి ప్రజల సమస్యలు పరిష్కారం కావాలని, అందుకనుగుణంగా రెవెన్యూ అధికారులు శ్రద్ధతో పనిచేయాల్సిన అవసరం వుందన్నారు. రెవెన్యూ అంశాలకు సంబంధించి ప్రజల వద్ద నుండి వచ్చే అర్జీలను మండల స్థాయిలో ఏ విధంగా పరిష్కరించబడుచున్నవో సంబంధిత రెవెన్యూ డివిజ నల్ అధికారులు పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్, రెవె న్యూ డివిజనల్ అధికారులను ఆదేశించారు. రీ సర్వే ప్రక్రి యలో స్టేజీ వారి గా విలేజ్ బౌండరీ, ప్రభు త్వ, అటవీ భూముల బౌండరీ, గ్రౌండ్ ట్రూతిం గ్‌కి సంబంధించి రోజు వారీ లక్ష్యాలు నిర్దేశించడం జరుగుతుందని, నిర్దేశించిన లక్ష్యాలను సాధిం చకపోతే చర్యలు తప్పవన్నారు. రీ సర్వే కు సంబంధించి మండలాల వారీగా స్టేజి వారీగా నిర్దేశించిన లక్ష్యాలను సాధి ంచి ఈ సంవత్సరం నవంబర్ 20వ తేదీ నాటికి ఫైనల్ ఆర్ ఓ ఆర్ ప్రక్రి య పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, రెవెన్యూ మరియు సర్వే అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ పరిపాల నాధికారి షఫీ మాలిక్, మండలాల నుండి రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు, విఆర్ఓ లు, విలేజ్ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆక్వారైతు నడ్డి విరిచిన ట్రాన్స్ కో అధికారులు

కరెంట్ కట్ తో 25లక్షలు రూపాయలునష్టపోయిన రైతు

ఆక్వారైతు, అప్పంగారి రవిచంద్ర ఆవేదన



విశాలాంధ్ర - విడవలూరు : అర కొరఆదాయంతో భవిష్యత్తు పై రొయ్యలు సాగు చేస్తున్న ఓ ఆక్వారైతు నడ్డిని ఊటుకూరు సబ్ స్టేషన్ ట్రాన్స్ కో అధికారులు విరిచేసారు ఈ సంఘటన పొన్నపూడి పెద్దపాలెం పాతురు గ్రామంప్రాంతం లో సోమవారం సాయంత్రం జరిగింది, ఈ సందర్భంగా ఆక్వాసాగు చేస్తున్న రైతు అప్పంగారి రవిచంద్ర మంగళవారం పాతురులో ఆవేదన వ్యక్తం చేసారు,తానుట్రాన్స్ కోకు ఎలాంటి విద్యుత్ బకాయి లేదని తాను బిల్లులు ను సకాలములో చెల్లించానని అయినా కూడా ఉన్నవళంగా తమ సర్వీసిలుకు వెళ్లే లైన్ జంపర్ అధికారులు తొలగించడం వల్లవిద్యుత్ సరఫరా ఆగి సాగులో ఉన్న రొయ్యలు కుఆక్సిజెన్ అందక చని పోయి నట్లు చెప్పారు, మరో వారం రోజుల్లో పంట చేతికి అందె సమయంలో ఇలా చెయ్యడం వల్ల తనకు 23లక్షలు రూపాయలు విలువ చేసే సరుకు డ్యామేజ్ అయిందని, దీనికి బాధ్యత ట్రాన్స్ కో అధికారులు లేనని ఆవేదన వ్యక్తం చేసారు, ముందస్తు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా నే తెలపకుండానే విద్యుత్ సరఫరా లేకుండ చెయ్యడం రైతు నడ్డి విరిచారని అన్నారు. తన భవిష్యత్తు పై దెబ్బ తీసారని అన్నారు.2.50ఎకరాల రొయ్యలు సాగును చేపడుతున్న క్రమంలో నిన్నటికి 45కౌంట్ పరిమాణం ఉందని అన్నారు నోటికి వచ్చిన కూడా తీసేసిన ట్రాన్స్‌కో అధికారుల ఇందుకు బాధ్యత వహించి నష్టంను పూడ్చాలని అన్నారు, సుమారు 7టన్నులు పైగా రొయ్యలు ఉంటాయని అన్నారు, తాము వాడుచున్న విద్యుత్ సర్వీస్ నెంబర్లు,3251216000102, 105, 111కలిగిన వాడకములో ఉందని వీటిపై ఎలాంటి బకాయిలు లేవని బాధితుడు రవి చంద్ర వాపోయాడు ఆర్థికంగా నలిగి పోయానని ఆవేదన వ్యక్తం చేసారు

ప్రకాశం యన్‌సిసి సైతం అగ్రగామే: రామయ్య

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : రెండు దశాబ్దాల క్రితం ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ స్థాపన సంకల్పాన్ని ఎన్సిసి విద్యార్థులు సైతం విజయాలను సాధిస్తూ కీర్తి ప్రతిష్టల సాధనకు మూలమవుతున్నారని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మంగళవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉండేం దుకు అవసరమైన వనరులు కల్పనలు యాజమాన్యం చేస్తున్న కృషి విద్యా ర్థుల పరిపూర్ణ సహకారం అనన్యమన్నారు. ప్రస్తుతం జాతీయ స్థాయిలో పర్వతారోహణకు ఎంపికైన సౌజన్య గ్యాలియర్ (మధ్యప్రదేశ్) జరుగు తున్న పోటీల్లో పాల్గొంటుంది. ప్రస్తుతం గత నెలలో జాతీయ సమగ్రతా క్యాంపుకు జరిగిన ఎంపికలో తమ ఫైనలియర్ విద్యార్థి షేక్.పి.హయత్ భాషా సీనియర్ విభాగంలో ఎంపికై కాలేజీ యన్ సి సి సత్తాను చాటారని రామయ్య,యన్ సి సి ఆఫీసర్లు హిమామ్ షా సంతోష్ కుమార్ లు హర్షం వ్యక్తం చేశారు.స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ కు ఎంపిక: యన్‌సిసి గ్రూప్ హెడ్ క్వాటర్స్ గుంటూర్ గ్రూప్ ఆధ్వర్యంలో స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ సెలక్షన్ లో భాగంగా ఆర్మీ స్టాఫ్ నిర్వహించిన ఇంటర్వ్యూలో గుంటూరు గ్రూపు అండర్ లోవున్న మొత్తం10 బెటాలియన్ యన్ సి సి క్యాడెట్స్ పాల్గొనగా అందులో బి ఎన్ ఎన్సిసి ఆధ్వర్యంలో ఉన్న 185 ఏసిఓ వైఎన్సిసి ఇంజనీరింగ్ కాలేజీ ఎన్సిసి సీనియర్ అండర్ ఆఫీసర్.షేక్.పి . హాయాత్ బాషా సీనియర్ 12-10-2023 నుండి 23-10-2023 వరకు తెలంగాణలో జరగబోయే స్పెషల్ నేషనల్ ఇంటరాగేషన్ క్యాంప్ కు ఎంపికలి కావడం గర్వకారణం ఇందులోదేశం మొత్తం మీద 17%ఎఅతీవష్తీఫ్వం% నుంచి 201 యన్ సి సి సీని యర క్యాడెట్స్అందులోఒకరుఎస్.కె.పిహయాత్‌బాషాఉండటం అభినందనీయం.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయునికి ఘన సన్మానం

విశాలాంధ్ర - మర్రిపాడు: మర్రిపాడు మండల పరిధిలోని అనంతపురం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తూ చుంచులూరు ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలకు బదిలీపై వెళ్లిన దొంతు రత్నయ్య ను అనంతపురం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు,విద్యార్థులు ,గ్రామస్తులు మంగళవారం ఘనంగా సత్కరించారు.

సంక్షేమ , అభివృద్ధి చేయలేని జగన్ ఏపీకి అవసరమా ?

- తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎస్సీ , ఎస్టీ , బీసీ , ముస్లీం మైనారిటీ ప్రజలకు సంక్షేమ పథకాలను పంచిపెట్టడంలో విఫలమై నందుకు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు చేయకుండా రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి అవసరమా అని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే మండిపడ్డారు .ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాలుగున్నర సంవత్సరకాలంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేని ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి చరిత్ర పుటల్లోకి ఎక్కారని , పేదప్రజలకు సంక్షేమ పథకాలు ఎలా పంచిపెట్టాలో తెలియనటువంటి ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి మళ్ళీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అవసరమా అని మోషే ప్రశ్నించారు. విదేశీ విద్యకు అంబేద్కర్ పేరుని తొలగించి జగన్మోహన్ రెడ్డి పేరు పెట్టినందుకు అలాగే ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీగా పేరు మార్చినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగన్ మోహన్ రెడ్డి అవసరం ఉందా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సమాధానం చెప్పాలని మోషే డిమాండ్ చేశారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వచ్చే 27 రకాల సంక్షేమ పథకాలను రద్దు చేసినందుకు , ఎస్సీలను నమ్మించి మోసం చేసినందుకు జగన్మోహన్ రెడ్డి అవసరం రాష్ట్రానికి ఉందా?. ఎస్సీ ,ఎస్టీ ,బీసీ , మైనార్టీ కార్పొరేషన్ లను నిర్వీర్యం చేసినందుకు మరియు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించినందుకు జగన్మోహన్ రెడ్డి మనకు కావాలనా అని మోషే ధ్వజమెత్తారు.

సీనియర్ పాత్రికేయులు కసుకుర్తి మాల్యాద్రి సంతాప సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : నెల్లూరు జిల్లా కందుకూరు పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బుధవారం ఉదయం 10 గంటలకు జరగబోయే సీనియర్ పాత్రికేయులు కసుకుర్తి మాల్యాద్రి సంతాప సభను జయప్రదం చేయాలని మీడియా ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీడియా రంగంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ముందుకు సాగుతూ ఎంతోమందికి ఆదర్శప్రాయంగా కసుకుర్తి మాల్యాద్రి నిలిచారన్నారు. ఇటీవల ఆయన అనారోగ్యంతో మరణించడం జరిగిందని అన్నారు. ఆయనకు మీడియా తరఫున ఈ సంతాప సభను ఏర్పాటు చేయటం జరుగుతుందని ఈ సంతాప సభనలో కందుకూరు నియోజకవర్గం మీడియా రంగంలో పనిచేసే అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పుటూరి మాధవరావు, గౌడ పేరు రామయ్య, యర్రంశెట్టి ఆనందమోహన్, బూసి సురేష్ బాబు, బొజ్జ చంద్రమోహన్, బల్లిపల్లి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ఆరోగ్యం

విశాలాంధ్ర - ముత్తుకూరు: జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కింద ప్రతి ఒక్కరికి ఆరోగ్యం అందుతుందని ఎంపీపీ గండవరపు సుగుణ పేద ధనిక అనే భేదాభిప్రాయం లేకుండా ప్రతి ఒక్కరికి ఆరోగ్య సదుపాయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేశారని ఆమె మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కార్యక్రమం సచివాలయం రెండు పరిధిలో జరిగింది.ఈ సందర్భంగా జరిగిన సభకు ఎంపీడీవో లక్ష్మణ కుమార్ అధ్యక్షత అనంతరం జడ్పిటిసి బందెల వెంకట రమణయ్య మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతోనే జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని సచివాలయ బూత్ కమిటీ సభ్యులు మస్తాన్ మాట్లాడుతూ నియోజకవర్గంలో మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, మండలంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి సహకారంతోనే అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని ఆయన ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు జమీల్ భాష, కైలాస నాగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ సుబ్రహ్మణ్యం, సచివాలయ గృహసారథులు సాయికుమార్ రెడ్డి, బషీర, డి ఎల్ డి ఓ వసుమతి, సచివాలయ డిడిఓ వాసు బాబు,వైద్యులు రోహిణి, హర్షిత, సునీల్ కుమార్, కృష్ణ చైతన్య, ప్రేమ్ కుమార్, సర్పంచ్ విందోటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ చేసిన అప్పు12 లక్షల 90వేలు : సోమిరెడ్డి

విశాలాంధ్ర - ముత్తుకూరు: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాడని ప్రజలు ఓట్లు వేస్తే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని 12 లక్షల 90 వేల రూపాయల అప్పుల పాలు చేశాడని టీడిపి పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ కేసులో నుండి త్వరగా బయటపడాలని మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద సంతకాల సేకరణ చేశారు. అనంతరం కృష్ణపట్నం గ్రామంలోని శ్రీ మనుమ సిద్దేశ్వర స్వామి ఆలయంలో చంద్రబాబు నాయుడు నిర్దోషిగా విడుదల కావాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పదవ తేదీ అయిన నేటికీ ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేకుండా పోయిందన్నారు మళ్లీ నువ్వే రావాలి జగన్ అంటూ ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు ఎందుకు రెండవసారి రావాలో ఆత్మ విమర్శ చేసుకోవాల్సి ఉందన్నారు 7 సార్లు కరెంటు బిల్లులు పెంచినందుకా నాసిరకం మద్యం అమ్మి ప్రజల ప్రాణాలు

తీసినందుకా, అలాగే మద్యం తాగి హాస్పిటల్ పాలైనందుకా, రైతు ఆత్మహత్యలలో, కౌలు రైతు ఆత్మహ త్యలలో రాష్ట్రాన్ని ఒకటవ స్థానంలో ఉంచినందుకా , పార్టీకి పార్టీ ఫండ్ కింద వివిధ సంస్థల నుండి ఎలక్ట్రో బాండ్స్ కింద 330 కోట్లు వస్తే, తెలుగుదేశం పార్టీకి వివిధ కంపెనీల నుండి ఎలక్టోరల్ బోన్స్ కింద కేవలం 27 కోట్ల రూపాయలు మాత్రమే వచ్చిందని ఆయన తెలిపారు. చంద్రబాబు జైలుకు వెళ్లి 31 రోజులు గడిచిన నేటికీ ఒక్క తప్పును కూడా నిరూపించలేక పోతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, మల్లికార్జున యాదవ్, డిపి గూడూరు, వెంకటాచలం మండలాల పార్టీ అధ్యక్షులు సురేష్ రెడ్డి, రాజా యాదవ్, నాయకులు ఏ కొల్లు కోదండయ్య, ముర్రెడ్డి, కొత్తపల్లి రమేష్, అలి ముత్తు, ఎల్లంగారి రమణయ్య, అక్కయ్య ఏడుకొండలు, బొలి గర్లశ్రీనివాసులు, సురేఖ, భాస్కర్, రాగాల పోలయ్య, ముసునూరు రామ్మోహన్ రెడ్డి,శోభన్, మోహన్‌రావు, రవి తదితరులు పాల్గొన్నారు.

గృహ,సచివాలయ,ఆర్బికేల భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

----- జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ -----

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : గ్రామీణ ఆర్థిక వ్యవస్థను సమూలంగా మార్చివేసే పేద ప్రజల గృహ నిర్మాణం సచివాలయ, ఆర్బికేల భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయుటకు అన్ని రకాల చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ఆనం అరుణమ్మఅధికారులను కోరారు. మంగళవారం జడ్.పి. సమావేశ మందిరంలో జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు, పంచాయతీరాజ్ , జల వనరుల శాఖలు చేపట్టిన అభివృద్ధి పనులు, ఎపిఎస్పిడిసిఎల్, వ్యవసాయ, విద్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వివిధ సంక్షేమ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై స్థాయీ సంఘ సమావేశాలు జరిగాయి. ఈ స్థాయీ సంఘాల సమావేశాల్లో ఆయా శాఖల ద్వారా ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను వివరించడంతో పాటు ఆయా కార్యక్రమాల పనుల పురోగతిని సంబంధిత శాఖల అధికారులు, జడ్పీ చైర్ పర్సన్ కి, స్థాయి సంఘాల సభ్యులైన జడ్.పి.టి.సి సభ్యులకు తెలియచేయడం జరిగింది. తొలుత జిల్లాలో గృహ నిర్మాణ పురోగతిని హౌసింగ్ పిడి నాగరాజు వివరిస్తూ జిల్లాకు మంజూరైన 54,034 ఇళ్లలో



ఇప్పటివరకు 7134 ఇళ్ళు పూర్తయ్యాయని, మరో 2129 ఇళ్ళకు స్లాబు వేశారని మిగతావి వివిధ దశలలో ఉన్నాయన్నారు. పంచాయ తీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ, 322 సచివాల య భవనాలను, 221 ఆర్ బి కే లను, 132 ఆరోగ్య కేంద్రాలను, 7 బల్క్ మిల్క్ కలెక్షన్ యూనిట్లను నిర్మాణాలను పూర్తి చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా గడపగడపకు మన ప్రభుత్వం లో మంజూరైన 1735 సిసి రోడ్డు పనుల్లో 1044 పనులు పూర్తయ్యాయని మిగిలిన 509 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. అదేవిధంగా 30 కల్వర్టు పనుల్లో 14 పూర్తికాగా, 30 సామాజిక భవన నిర్మాణాల్లో 5 పూర్తయ్యాయని మిగిలిన పనులు పురోగతిలో ఉన్నాయన్నారు.విద్యుత్ శాఖ పురోగతిని వివరిస్తూ జిల్లాలోని లక్షా 76 వేల 734 మంది వ్యవసాయ వినియోగదారులకు 652 వ్యవసాయ ఫీడర్ల ద్వారా పగటిపూట 9 గంటలు విద్యుత్ సరఫరా అందజేస్తున్నామన్నారు. జగజ్జీవన్ జ్యోతి పథకం ద్వారా ఎస్సీ ఎస్ టి గృహ వినియోగదారులకు 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటీవరకు 39.45 కోట్ల సబ్సిడీ అందించామన్నారు. అదేవిధంగా ఆక్వా వినియోగదారులకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 50.62 కోట్లు సబ్సిడీ అందించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పర్చేందుకు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని వాటిని ప్రజలకు సకాలంలో అందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఆయా పథకాలకు సంబందించి వనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈస్థాయిసంఘ సమావేశాల్లో శాసనమండలి సభ్యులు పి చంద్ర శేఖర్ రెడ్డి, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ భూపతి చిరంజీవి , హౌసింగ్ పిడి నాగరాజు, వ్యవసాయ శాఖ జెడి సుధాకర్ రాజు, సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో లిఫ్టు ను తక్షణమే ఏర్పాటుచేయాలి

- కావలి ఎల్డర్స్ క్లబ్ విజ్ఞప్తి

విశాలాంధ్ర - కావలి : స్థానిక రైల్వే స్టేషన్ లో వయోవృద్ధులు, పసిపిల్లల తల్లులు, వ్యాధిగ్రస్తుల సౌకర్యార్థం లిఫ్టు ' ను తక్షణమే ఏర్పాటు చేయాలని కావలి ఎల్డర్స్ క్లబ్ మంగళవారం అధికారులను విజ్ఞప్తి చేసింది. ఎల్డర్స్ క్లబ్ ఇంటర్నేషనల్‌కు అనుబంధంగా కావలిలో 2018వ సంవత్సరంలో ఏర్పాటైన ఎల్డర్స్ క్లబ్ పని చేస్తూ వయోవృ ద్ధులకు పలురకాల సేవలు అందిస్తూ, అనేక కార్యక్రమాలను జరుపు తున్నది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు జెబిఎమ్ నాయుడు, ఉపాధ్య క్షులు కె. గోపాలకృష్ణ , సి. శారద, గౌరవాధ్యక్షులు దుగ్గిశెట్టి బాలయ్య, ట్రెజరర్ విద్యాసాగర్, సింగయ్య మాట్లాడుతూ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో గూడూరుతో పాటు ఒక ముఖ్య పట్టణమైన కనకపట్నంగా అభివృద్ధి చెందుతూ, విద్యా కేంద్రంగా, వస్త్ర వ్యాపారంలో రెండవ ముంబయి గా పేరుగాంచిన కావలిలో పలుట్రైన్‌లు ఆగుతుంటాయన్నారు. పాసింజర్, ఎక్స్ప్రెస్ రైళ్ళు రాకపోకలు అధికసంఖ్యలో జరుగుతున్న కావలి రైల్వేస్టేషన్‌లో తూర్పు, పడమరల దిశలో రెండు కొత్త రైల్వే ట్రాక్ లు, ఐదారు ప్లాట్ ఫారమ్‌లు విస్తరించబడి, రైల్వే బ్రిడ్జి పడమరవైపు కూడా పొడిగించబడిందన్నారు. నిత్యం ఎందరో విద్యార్థులు, ఉద్యోగులు సీజన్ టికెట్లు తీసుకుని ప్రయాణిస్తుంటారన్నారు. ట్రైన్ దిగి తూర్పు- పడమరల్లో ఉన్న పట్టణంలోని పలుప్రాంతాలకు వృద్ధులు వెళ్ళవలసి వచ్చినపుడు, ట్రైన్ అందుకోవడానికి తప్పనిసరిగా రైల్వే బ్రిడ్జని ఎక్కలేక సతమతమౌతున్నారని, పసి బిడ్డల తల్లులు, వివిధ వ్యాధులతో బాధ పడేవారు కూడా బ్రిడ్జి ఎక్కలేక తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కుంటున్న పరిస్థితులను గమనించి, కావలి ఎల్డర్స్ క్లబ్ రెండు మూడు పర్యాయాలు కావలి రైల్వే మాస్టర్ ను కలసి లిఫ్ట్ సౌకర్యం కలిపించమని అర్జీలను సమర్పించి విజ్ఞప్తి చేయడమైందన్నారు. విజయవాడ డివిజన్ ఉన్న తాధికారులకు ఎల్డర్స్ క్లబ్ చేసిన విజ్ఞప్తిని కావలి స్టేషన్ మాస్టర్ తెలి యజేసి తప్పకుండా తక్షణమే తమ ప్రతిపాదనలను పంపి, కావలికి ట్రైన్స్‌లో రాకపోకలు సాగించే వయో వృద్ధులు, పసిబిడ్డల తల్లులు, పేషె ంట్స్ బ్రిడ్జి ఎక్కలేక పడుతున్న అవస్థల నుండి కాపాడేందుకు లిఫ్టు ఏర్పా టుకు ప్రయత్నం చేయవలసిందని కోరుతున్నామన్నారు.తామూ కూడా విజయవాడ డివిజన్ ఉన్నతాధికారులకు రిజిస్టర్ పోస్టు ద్వారా లిఫ్టు ఏర్పాటుకై విజ్ఞప్తి చేస్తామని కావలి ప్రజలకు తెలియజేస్తు న్నామన్నారు.

చంద్రబాబు విడుదల కావాలంటూ శివాలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - కావలి: చంద్రబాబు నాయుడు అరెస్టుకి నిరసనగా రోజుకో విధంగా ఆందోళనలు చేస్తున్న తెలుగుదేశం నాయకులు మంగళవారం కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని శివాలయం నందు ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయంలో దీపాలను వెలిగించి, ప్రదక్షణల అనంతరం చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యుల పేర్లపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బనాయుడు మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి సైకోలా వ్యవహరిస్తున్నారని, సైకో ముఖ్యమంత్రి పాలనకు ఏపీలో జరుగుతున్న దారుణాలే ఉదాహరణ అని అన్నారు. పూర్తి కుట్రతోనే చంద్రబాబును జైల్లో పెట్టారని మండిపడ్డారు. త్వరలో మా ప్రియతమ నేత చంద్రబాబు నాయుడు జైలు నుండి బయటికి రావాలని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారికి మొక్కుకున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ని పరామర్శించిన మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం మున్నంగిదిన్న గ్రామ పంచాయతీలో వైసిపి నాయకులు దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ మోర్ల వెంకట్రావు ను కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు మంగళవారం పరామర్శించారు. కావలి ఏరియా ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న ఆయనను పరామర్శించి, జరిగిన సంఘటనను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో జరిగే తిరునాళ్లకు గ్రామ పెద్దల సమక్షంలో శీతల పానీయాలు అమ్మేందుకు పాట నిర్వహించుకున్నారని, దానికి విరుద్ధంగా కొంతమంది శీతల పానీయాలు అమ్ముతున్న విషయాన్ని వెంకట్రావు అడిగినందుకుగాను కొందరు వైసీపీ నాయకులు కలిసి ఇతన్ని తీవ్రంగా గాయపరిచారని తెలిపారు. దీనికి స్పందించిన సుబ్బానాయుడు దీనిని తీవ్రంగా ఖండించారు. తప్పుని ప్రశ్నించినందుకు దారుణంగా కొట్టడం ఏమిటని, వైసిపి నేతల దారుణాలకు ఇటువంటి సంఘటనలే నిదర్శనమని తెలిపారు. ఏది ఏమైనా తెలుగుదేశం పార్టీ సభ్యులకు అండగా ఉంటానని, వీరికి న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

ఉరుసు గంధోత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు

యాత్రికులకు ఇబ్బందులు లేకుండా తాగు నీరు, విద్యుత్, ప్రత్యేక క్యూ లైన్లు

విశాలాంధ్ర - అనుమసముద్రంపేట: ప్రముఖ యాత్ర స్థలమైన నెల్లూరు జిల్లా ఏఎస్ పేట మండల కేంద్రంలో వెలసి ఉన్న శ్రీ హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ వారి గంధోత్సవం నేడు బుధవారం రాత్రి(11వ తేదీ) అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు వక్ బోర్డు అధికారి, దర్గా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మహమ్మద్ హుస్సేన్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక దర్గా అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించే గందోత్సవాలను పకడ్బందీగా యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాలపై ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి ఇటీవల నెల్లూరులోని ఆయన క్యాంపు కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించినారని తెలిపారు. గందోత్సవాలకు సైతం ఎమ్మెల్యే హాజరవుతారని తెలిపారు. 11వ తేదీ రాత్రి గంధ మహోత్సవం, 12వ తేదీ ఉరుసు, చిరాగ ఉత్సవం, 13వ తేదీ తహలీ ఫాతిహా ఉత్సవం తో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. దర్గాలో పారిశుద్ధ్య పనులు నిర్వహించేందుకు ప్రత్యేక సిబ్బంది ని ఏర్పాటు చేశామన్నారు. భక్తులు గంధం కోసం ఇబ్బందులు పడకుండా తమ కార్యాలయం వద్ద ప్రత్యేక కౌంటర్ సైతం ఏర్పాటు చేస్తామన్నారు. భక్తులకు నిరంతరంగా అన్నదానం మూడు రోజులపాటు చేస్తామన్నారు. లైటింగ్, శామ్యానాలు ఏర్పాటు చేశామని తెలిపారు, దర్గా ప్రాంగణంలో మాదక ద్రవ్యాలు, గుట్కాలు ,పాన్ పరాకులు వాడకం నిషేధించామని ఎవరైనా వాటిని దర్గా ఆవరణంలో వాడితే చర్యలు తప్పవు అన్నారు,. దర్గా కార్యాలయానికి ఎదురుగా ప్రత్యేక మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశామని ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రత్యేక పోలీసు బందోబస్తు అగ్నిమాపక సిబ్బంది, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తారన్నారు.

ఎం ఎస్ స్వామినాథన్ కు భారతరత్న ఇవ్వాలి

- సామాజికవేత్త మాలకొండారెడ్డి

విశాలాంధ్ర - కావలి: భారత హరిత విప్లవ పితామహుడు, ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త, పద్మవిభూషణ్ డాక్టర్ ఎం ఎస్ స్వామినాథన్ కు భారత రత్న పురస్కారాన్ని అందచేయాలని లోక్ సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏం మాలకొండారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏంఎస్ స్వామినాథన్ మరణం భారత దేశానికి తీరని లోటని అవేదం వ్యక్తం చేసారు. ఆయన వరి వంగడాల సృష్టికర్త అని, దేశానికి ఆహార ధాన్యాలను సమృద్ధిగా పండించడానికి వారి కృషి ఫలించిందన్నారు. స్వామినాథన్ సిఫారసులను అమలు చేయలసిన భాద్యత కేంద్రం పై ఉందన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు వారిని స్ఫూర్తిగా తీసుకొని భారత దేశ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. ఆయనకు భారత రత్న పురస్కారం కోసం పార్లమెంట్ సభ్యులు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు పోవాలని కోరారు.